# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 16-04-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **వక్ఫ్ సవరణ చట్టం ఎవరికీ వ్యతిరేకం కాదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.**
2. **ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టీసీఎస్ సంస్థ విస్తరణకు భూ కేటాయింపుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**
3. **ఆంధ్రప్రదేశ్‌లో పదహారవ ఆర్థిక సంఘం ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనుంది.**
4. **ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు.**
5. **మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పేర్కొన్నారు.**

==========================

వక్ఫ్ సవరణ చట్టం ఎవరికీ వ్యతిరేకం కాదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. కేరళలోని కొచ్చిలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ...వక్ఫ్ బిల్లు అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు. ఈ చట్టం ఎవరిని లక్ష్యంగా చేసుకోవడం లేదని, అనేక ముస్లిం సంస్థలు ఇందుకు మద్దతు నిచ్చాయని మంత్రి పేర్కొంటూ...

వాయిస్ ..32 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల 2వ తేదీన అమరావతిలో పర్యటిస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి మంత్రులకు దిశానిర్దేశం చేశారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రధానమంత్రి రాష్ట్రానికి రానున్నారని చెప్పారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టీసీఎస్ సంస్థ విస్తరణకు భూ కేటాయింపుకు రాష్ట్ర మంత్రివర్గం

ఆమోదం తెలిపిందని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గనిర్ణయాలను నాయన నిన్న పాత్రికేయులతో వెల్లడించారు. మత్స్యకార భరోసా కింద లబ్ధిదారులకు ఈ నెల 26వ తేదీన 20 వేల రూపాయలు అందిస్తామని చెప్పారు.. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేస్తామని మంత్రి వివరిస్తూ,

వాయిస్... 28 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో పదహారవ ఆర్థిక సంఘం ఈ రోజు నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనుంది. ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో ఆర్థిక సంఘం పాల్గొంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కూడా హాజరు కానున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వారికి వివరిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

కాగా గత రాత్రి రాష్ట్రానికి చేరుకున్న పనగారియా నేతృత్వంలోని 16వ ఆర్థిక సంఘం బృందం విజయవాడ చేరుకుంది. వారికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఈ బృందం విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనుంది.

---------------------------

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం–సీఎల్పీ సమావేశం నిన్న జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, శాసనసభ్యులు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ రోజు నుంచి జూన్ 2వ తేదీ వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలని చెప్పారు. మే 1 నుంచి జూన్ 2 వరకు నేను కూడా ప్రజలతో మమేకమవుతానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

---------------------------

మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పోలీసు విభాగం, నగర భద్రతా మండలి ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళా శక్తిని ప్రోత్సహించేందుకే ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా శక్తి క్యాంటీన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ మహిళా ఆర్థిక సాధికారత సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..23 సెకన్లు

---------------------------

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వజ్రోత్సవ వేడుకలు నిన్న సాయంత్రం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి. ప్రసార పరిజ్ఞానంలో వచ్చిన మార్పులను అందిపుచ్చుకుని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రసారాల విస్తృతిని పెంచుకుందనీ డైరెక్టర జనరల్ డాక్టర్ ప్రజ్ఞా పాలివాల్ గౌర్ అన్నారు. గ్రామీణ పట్టణ ప్రజలలో

జనాదరణ పొందిన ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం వివిధ వర్గాల ప్రజల సమాచార అవసరాలను అందిస్తూ, నిజమైన సమ్మిళతత్వాన్ని ప్రదర్శిస్తోందనీ అన్నారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం అధికారులకు, సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

---------------------------

ప్రపంచ వినోద పరిశ్రమకు కేంద్రంగా మారేందుకు భారత్ సిద్ధమవుతోంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ – "వేవ్స్" సదస్సు మే 1 నుండి 4వ తేదీ వరకూ ముంబైలో జరగనుంది. ఇది మీడియా రంగానికి సంబంధించిన ఒక సదస్సుగా మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంటెంట్ సృష్టికర్తలు, రూపకర్తలు ఎలా నిమగ్నమవుతారో పునర్ నిర్వచించనుంది.

..ప్రోమో..

కాగా.. ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం వేవ్స్‌పై రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్–ఐపీఎల్ లో భాగంగా ఢిల్లీ వేదికగా ఈరోజు ఢిల్లీ కాపిటల్స్, రాజస్థాన్ రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరగనుంది. కాగా నిన్న ముల్లాన్ పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో ఈరోజు, రేపు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారి ఎల్.నారాయణ తెలుపుతూ,

వాయిస్... 30 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

=====================